ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 282 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 18 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

## సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ.. సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 17 (ప్రభాత ఉదయం):** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం



రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.



# విశాఖ ఉక్కు హామీని నిలబెట్టుకున్న కేంద్రం

## ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ
## మీడియా సమావేశంలో వెల్లడించిన కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, జనవరి 17 (ప్రభాత ఉదయం):** విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్యాకేజీ ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఏపీ ప్రజల తరఫున ధన్యావాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారానికి అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు నినాదాన్ని కేంద్రం కాపాడిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఇకపోతే ప్రైవేటీకరన అంటూ సాగిన ప్రచారానికి తెరపడింది. విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 'ఇది భారీ రివైవల్ ప్యాకేజీ. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు..పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్.

# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

## కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
## విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
## మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

**కరీంనగర్,జనవరి 17 (ప్రభాత ఉదయం):** పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్దమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.



## ప్రజల దృష్టిని మళ్లించేలా
# రాజకీయ ఎత్తుగడలు


## కేసులపై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కెటిఆర్
## రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు
## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి17 (ప్రభాత ఉదయం):** ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడు తోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు.శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల పక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మర్చిపోయిందన్నారు.



## ఆరు గ్యారెంటీలని..
# అర గ్యారెంటీ అమలు

## సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
## బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
## తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
## చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
## హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
## షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**రంగారెడ్డి, జనవరి 17 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు.



## మహారాష్ట్రలో ఘోర
# రోడ్డు ప్రమాదం

## మినీ వ్యాన్, బస్సు ఢీకొని 9 మంది దుర్మరణం

**పూణే,జనవరి17 (ప్రభాత ఉదయం):** పూణే-నాసిక్ హైవేపై మినీ వ్యాన్, బస్సు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నారాయణగావ్‌లో ఈ ప్రమాదం జరిగింది. జున్నార్ గ్రామాల నుండి ప్రజలను తీసుకెళ్తున్న వ్యాన్ ప్రమాదానికి గురైంది. ట్రక్కు వెనుక భాగాన్ని ఢీకొట్టిన మినీ వ్యాన్ నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ పూర్తిగా ధ్వంసమైంది. వ్యాన్ ప్రయాణికులతో నారాయణగావ్‌కు వెళుతోంది. బ్రేక్‌డౌన్ కారణంగా బస్సును హైవే పక్కన నిలిపివేశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ప్రయాణికులు లేరు.



చోరీ అయిన సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని చూపిస్తున్న పోలీస్ అధికారులు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ చేసి, బాధిత యజమానులకు అప్పగించిన మల్దకల్ పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)మల్దకల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గత డిసెంబర్ నెలలో పోగొట్టుకున్న 6 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధిత యజమానులకు అప్పగించినట్లు స్థానిక మండల ఎస్ఐ నందీకర్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలో సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి ఫోన్స్ సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా 6 ఫోనులను ట్రేస్ చేసి ఫోన్స్ ను ఆయా యజమానులను స్టేషన్ కు పిలిపించి, యాజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు.. కుచినెర్లలో లేగ దూడల ప్రదర్శన**



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శనను శుక్రవారం నిర్వహించారు. గర్భకోశ వ్యాధి నివారణ చర్యలు, నట్టల నివారణ, కృత్తిమ గర్బదారణ, తదితర వాటిపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి చికిత్స చేసినట్లు తెలిపారు. ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భాధారణ, దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఇంజక్షన్‌లు వేసినట్లు తెలిపారు. మేలు జాతి పాడి పశువులపై అవగాహన కల్పించారు. అనంతరం పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను రైతులకు పంపిణీ చేశారు. పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి, పాడిరైతులు పాల్గొన్నారు.



హుండీ లెక్కపెడుతున్న స్వామి సేవకులు

## శ్రీ తిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం రూ.25,62,300

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని శుక్రవారం ఆలయ అధికారుల పర్యవేక్షణలో లెక్కించగా హుండీ ఆదాయం రూ.25,62,300 లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. గత ఏడాది రూ.24,07,139 కాగా, ఈ ఏడాది రూ.1,55,171 ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే చింతల ముని స్వామి దేవాలయం హుండీ లెక్కించగా రూ.1,32,406 రాగా గత ఏడాది రూ.1,08,406 తో ఈసారి రూ.23,556 ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో జరగగా పలువురు భక్తులు పాల్గొని లెక్కించారు. స్వామివారి లడ్డు ప్రసాదం క్యాలెండర్ వస్త్రము, సేవకులకు ఇవ్వడం జరిగింది. ఎస్వీఎస్ స్వచ్ఛంద సంస్థ అభిలాష్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా స్వామి వారి హుండీ లెక్కింపు ఇతర సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పలువురు మన్ననలు పొందిందని ప్రశంసించారు.



## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 15(ప్రభాత ఉదయం)మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గద్వాల, ఐజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూరైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో చేపడుతున్న అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన స్టోరేజ్ రిజర్వాయర్, నీటి సరఫరా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. 15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్ ఫండ్, జనరల్ ఫండ్ ఇతర మున్సిపల్ నిధులతో ఇప్పటికే చేపట్టిన చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకం కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణపు పనులకు శంకుస్థాపన కొరకు సిద్ధం చేయాలన్నారు. గద్వాల్ ఆడిటోరియం పనులను పూర్తి చేయాలని, మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ వంటి పనులను పూర్తి చేయాలన్నారు. జనరల్ ఫండ్స్ ద్వారా మున్సిపల్ సిబ్బంది వేతనాలు, ఎలక్ట్రిసిటీ చార్జీలను వారం రోజుల్లో చెల్లించాలన్నారు. సీఎం అస్సూరెన్స్ మిగులు నిధులతో సమ్మర్ వాటర్ ప్లాన్ క్రింద వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులను చేపట్టాలన్నారు.స్వచ్ఛ భారత్ నిధులతో అవసరమైన చోట్ల పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా రెండు రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఈ ఈ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

### ఆహ్వాన పత్రికకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు

కొత్తకోట, జనవరి 17(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో ఎంతో మహిమ , విశిష్టత కలిగిన శ్రీ భవాని శంకర దేవాలయం సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకుని నూతన శిఖరములు , ధ్వజస్థంభములు ఏర్పాటు చేసిన సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవం ఏర్పాటు చేయడమైనది ఇట్టి ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికలు , కరపత్రములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున పొగాకు రాఘవేంద్ర ప్రసాద్ మొదటగా పట్టణ ప్రముఖులకు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు . ఫిబ్రవరి 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు పట్టణమంతా కుల మతాలకు అతీతంగా పండగలా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించుకోవాలని ప్రతీ ఇంటి నుండి కుటుంభ సభ్యులు అందరూ కూడా తప్పక పాల్గొనాలని అదే విధంగా ఇంటి ఆడపడుచులను ఆహ్వానించాలని కోరారు 8వ తేదీ రోజు కలశ పూజ , 9వ తేదీ నవగ్రహ పునః ప్రతిష్ట , 10వ తేదీ నాడు ధ్వజస్థంభ ప్రతిష్ట ఉంటుందని అదే విధంగా 10వ తేదీ రోజు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మఠం సదాశివయ్య , ఆలయ కమిటీ సభ్యులు పొగాకు రాఘవేంద్ర ప్రసాద్, పట్టణ ప్రముఖులు పాపయ్య గారి చంద్ర శేఖర్ రెడ్డి , పొగాకు సుకేశిని సుకేశిని విశ్వేశ్వర్ , గుండ్రాతి వామన్ గౌడ్ , గుంత మౌనిక , పల్లెపాగు ప్రశాంత్ ,దాబా శ్రీనివాస్ రెడ్డి , వనపర్తి శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప సేవాసమితి కమిటీ అధ్యక్షులు ధూపం నాగరాజు , కమిటీ సభ్యులు , హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు



ఆహ్వాన పత్రిక ను విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన పెద్ద షాపూర్ గ్రామం నాయకులు

## పెద్ద షాపూర్‌లో మల్లన్న గుడి నిర్మాణానికి సహకరించండి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరిన గ్రామస్తులు**

శంషాబాద్,జనవరి 17( ప్రభాత ఉదయం): పెద్ద షాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న దేవాలయ నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలు కావాలని గ్రామస్తులు శుక్రవారం ఆయనను కలసి విన్నవించారు. శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ లతో పాటు గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు గ్రామస్తులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాలలో దేవాలయాలను నిర్మించుకోవడం ఎంతో సంతోషించేదగ్గ విషయం అని తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఆలయాలను నిర్మించుకోవడం ద్వారా ప్రజలలో చెడు అలవాట్లు తొలగిపోయి మంచి భావనలు ఏర్పడతాయని సూచించారు. మల్లన్న దేవాలయానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యాదవ సంఘం సభ్యులు బొద్ధం కృష్ణ యాదవ్. బి మహేందర్. నారాయణ. తాళ్లపల్లి నందు. తాళ్లపల్లి గణేష్. బాలు. రమేష్. జి కృష్ణ. బొద్ధం శ్రీకాంత్ యాదవ్. ప్రవీణ్. శ్రీనివాస్. ఈశ్వరయ్య. టి మహేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీవో శ్రీనివాసరావు



సంక్షేమ పథకాలపై అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డిఓ శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)ఈనెల 26 నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పకడ్బందీగా సర్వేను చేపట్టాలని గద్వాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు అధికారులను ఆదేశించారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియపై శుక్రవారం కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 26 నుంచి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న పై పథకాల పైన గ్రామాల్లో ఎంపికైన లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించడం, రైతు భరోసా పథక కింద బోగస్ లబ్ధిదారులను గుర్తించడం, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులే లబ్ది పొందేలా చూడాలని ఇందుకు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా గద్వాల ఆర్డీఓ మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడ దన్నారు. రాళ్లు, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచిం చారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేటిదొడ్డి తహసీల్దార్ షాహిదాబేగం, ఏడిఏ సంగీత, ఎంపీఓ కృష్ణమోహన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు , పాల్గొన్నారు.

### కోటిలింగేశ్వర దేవస్థానములలో

## భక్తిశ్రద్ధలతో శివదీక్ష స్వీకరణ



శివ మాల ధరించిన భక్తులు



భక్తులకు శివమాల ధరింపజేస్తున్న ఆలయ పూజారులు

కొత్తకోట, జనవరి 17(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో శుక్రవారం శివస్వాములు భక్తిశ్రద్ధలతో శివదీక్షను స్వీకరించారు. అర్చకులు వేదమంత్రాలతో సంకల్ప పూజలు జరిపి రుద్రాక్ష మాలలను శివస్వాముల మెడలో అలంకరింపచేసి ధ్యానమందిరంలో ప్రతిష్టించిన పాదరస సహిత నవరత్నాలంకృత స్వర్ణ కవచ పంచలోహ శివలింగానికి అభిషేకం చేయించి శివదీక్ష నియమాలు వివరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందచేశారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



రాష్ట్ర మహాసభల పోస్టర్ ను విడుదల చేస్తున్న జిల్లా సిపిఎం కార్యదర్శి వెంకటస్వామి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం) సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి ప్రజలకు, కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. అదే సందర్భంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొనే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు ఈ మహాసభలలో రైతులు మహిళలు కార్మికులు విద్యార్థులు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సీపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని అన్నారు 25వ తేదీన జరిగే బహిరంగ సభకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ కుమార్ ,కార్మికులు చందు నాయక్ ,వెంకటన్న ,రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కేటిఆర్ మున్సిపల్ మంత్రిగా దోచుకున్నవి అన్ని కక్కిస్తాం

**నువ్వు 6 నెలలు చంచల్ గూడ జైల్‌లో ఉండటం ఖాయం...**

**ఈడీ, ఏసీబీ మొదటి విచారణలోనే నీ కళ్ళల్లో భయం....**

**కేటిఆర్ చిప్ప కూడు తప్పదు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి,జనవరి 17 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లైవ్ డిటెక్టర్ పరీక్షకి సిద్ధమా అని సవాల్ విసరడం ఏమిటి కెటిఆర్ ? ఆ అర్హత కెటిఆర్ కు ఉందా అనే దానిపై శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, సంధ్య రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటిఆర్ ఈడీ ఆఫీస్ నుండి బయటకు వచ్చి మీసాలు తిప్పుతున్నాడు, ముఖ్యమంత్రి ని లైవ్ డిటెక్టర్ టెస్ట్ చేయాలి అంటుండు, కేటీర్ వ్యాఖ్యలు చూస్తుంటే కామెడీ సీన్స్ గుర్తుకొస్తున్నాయి అన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్ళాడు పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడు, నిబంధనలకు విరుద్దంగా కోట్ల రూపాయలు విదేశాలకు పంపిస్తే తప్పు కదా ? రేవంత్ రెడ్డి ని లై డిటెక్టర్ కు రమ్మనే అర్హత కేటిఆర్ కు లేదని, నువ్వు లోపల ఎంత భయపడ్డావో అందరికి అర్థం అవుతుందని అన్నారు. అవినీతే లేదంటాడు, లొట్టపీసు కేసు అంటాడు, లొట్టపీసు కేసు అయితే నీకు ఎందుకు అంత భయమని అన్నారు. రేవంత్ రెడ్డి పై 80 కేసులు ఉన్నవి, నీలాగా లొట్టపీసు కేసులు కాదు ఏ రోజు భయపడలేదు ధైర్యంగా ఎదుర్కున్నాడు, నువ్వు 55 కోట్లు దోచుకున్న దొంగవు నీకు విచారణ, జైలు కూడు తప్పదు అని అన్నారు. కేటిఆర్ మున్సిపల్ మంత్రి గా దోచుకున్నవి అన్ని కక్కిస్తాం, నువ్వు 6 నెలలు చంచల్ గూడ జైల్ లో ఉండటం ఖాయమని నీకు ఏ దారి లేదు జైలుకు పోవడమే తప్ప, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. మీరు ముక్కు నేలకు రాసి బట్టలు లేకుండా తిరిగినా ప్రజలు మిమ్ముల్ని నమ్మరు అన్ని కేసులు విచారిస్తే కెటిఆర్ 60 సంవత్సరాలు బయటకు రాడు, అవినీతి పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారు. అతి చిన్న బీఆర్ఎస్ పార్టీకి అన్నికోట్ల పార్టీ ఫండ్ ఎక్కడిది కేటీర్ అని ప్రశ్నించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, సాగు నీరు అందించడానికి ప్రభుత్వం కృషి



వ్యవసాయ అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి



వ్యవసాయ అధికారుల సంఘం 2025 డైరీని ఆవిష్కరిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నా రెడ్డి

## కృష్ణా జలాలపై 500 టీ.ఎం.సీ. లకు తగ్గేదేలే

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి

బుద్వేల్, జనవరి 17(ప్రభాత ఉదయం): సారవంతమైన నేల, సాగుకు అవసరమయ్యే నీరు, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించినట్లయితే వారు బంగారు పంటలు పండిస్తారని, అందుకోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నేతృత్వంలో కృషి జరుగుతుందన్నారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర సంఘం ఆద్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో 2025 అగ్రికల్చర్ డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం కోసం రూ.54వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలలో ప్రవేశపెట్టనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అన్ని పథకాలను తిరిగి పునః ప్రారంభించడానికి ముఖ్యమంత్రి ఆలోచనలో ఉన్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, పనిముట్లపై సబ్సిడీలు, పంటల భీమా పథకం లాంటి అనేక పథకాలను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాలలో వరి సాగు చేసి దేశంలోనే ఎక్కువ వరి ఉత్పత్తులను పండించిన రాష్ట్రంగా తెలం గాణ ప్రసిద్ధికెక్కిందన్నారు. 50 లక్షల ఎకరాల పత్తి సాగు చేయడం కూడా తెలంగాణ కే దక్కిం దన్నారు. వ్యవసాయ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, వ్యవసాయ అధికారులకు కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరగతుందన్నారు. జిల్లాల వారిగా గతంలో ఆత్మ ప్రాజెక్టులలో ఉండే పోస్టులను తిరిగి నియమించేటట్లు ముఖ్యమం త్రి. వ్యవసాయశాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళతానన్నారు. రాష్ట్రంలో భూసార పరీక్షలు జరగడం లేదని అంటున్నారని, అలా కాకుండ రైతుకు అవసరమయ్యే భూసార పరీక్షలు, సాగుకు అవసరమయ్యే నీరు. నాణ్యమైన విత్తనాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలు నిర్వహించడంతో పాటు వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీకి పశువుల పెంటను వాడుకునే విదంగా రైతులను చైతన్యం చేస్తామన్నారు. తెలంగాణ కు రావాల్సిన క్రిష్ణా జలాల సాధన కోసం ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం 299 టీఎంసీ ల క్రిష్ణా జలాలను మాత్రమే తెలంగాణకు ఇస్తున్నారని, 500 టీఎంసీ ల సాగు నీరు రాబట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వీటన్నింటిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేసిన సూచనలు, సలహాలను వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకుంటానని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి, అద్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రవీందర్, సత్యనారాయణ, రం గారెడ్డి, కాంతారావు, కె.అనురాధ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, మాజీ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొక్క విద్యాసాగర్ పాల్గొన్నారు.



# పశువైద్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు

రాజేంద్రనగర్, జనవరి 17(ప్రభాత ఉదయం) పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ లో ఆస్ట్రేలియన్ ఆలూమ్ని గ్రాంట్ స్కీం ప్రాజెక్టులో భాగంగా ఇన్నోవేషన్ అగ్రి ఫుడ్ బిజినెస్ ఇనిషియేటివ్ల అభివృద్ధిలో ఆస్ట్రేలియా , భారతదేశ సహకార ప్రయత్నాలపై అంతర్జాతీయ వర్క్ షాప్ ను లైవ్ స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగం వారు నిర్వహించారు. వెస్ట్రన్స్ సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ కలాం సాంసంగ్ హుడా అధ్యక్షతన డాక్టర్ కొండల్ రెడ్డి, టీం లీడర్, మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. శశికుమార్ సహా టీం లీడర్ , విశ్వవిద్యాలయ విభాగాధిపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాబార్డ్, దొడ్ల డైరీ, అపేడ, ఫ్రైడ్స్ ఎన్జీవో నుండి విచ్చేసిన వక్తలు పాలు, పాల పదార్థాల ఉత్పత్తిలో ఎదురయ్యే ఇబ్బందులు, విలువ ఆధారిత పాల ఉత్పత్తుల మార్కెటింగ్ , గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్వావలంబనలో పాల ఉత్పత్తుల వ్యాపార ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర , డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డాక్టర్ ఉదయ్ కుమార్ , పరిశోధనా సంచాలకులు డాక్టర్ హరికృష్ణ , విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ , పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి , అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్విద్యాలయం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నా రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

# వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ జి.చిన్నారెడ్డి

బుద్వేల్, జనవరి17 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాం గణంలో గల అగ్రి హబ్ లో సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కలసి ఆయన వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డిలు చర్చించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తలారి మల్లేశ్, డైరెక్టర్ గా నియమితులైన బండారి శంకర్ లను కలసి అభినందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర మాజీ సలహదారులు కె.క్రిష్ణమాచారి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు డి.సత్యనారాయణ ముదిరాజ్ లు. - ప్రభాత ఉదయం, బుద్వేల్




# ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దిష్టిబొమ్మ దగ్ధం

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహనభగవత్ పై దేశాద్రోహం కేసు నమోదు చేయాలి ...

## తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కుత్బుల్లాపూర్,జనవరి 17 (ప్రభాత ఉదయం) సంక్రాంతి రోజు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యం పై చేసిన వాక్యాలను నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దహనం చేయడం చేశారు.ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై,అంబేద్కర్ పై,ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యం పై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యం పై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని అన్నారు.గతంలో కూడా జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని ,మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీనివెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని తెలిపారు. బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని కానీ నేడు సనాతన లేక మను ధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాదరని ఎందుకంటే వారికి ఆ పదం పైన కూడా అభ్యన్తరకారమేనని అన్నారు.ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి,కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని త్వరలోనే నిజం తెలుసుకొని వారిని గద్దె దింపుతారని అన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్రం కోసం అమరులైన భగత్సింగ్,చంద్రశేఖర్,సుభాషచంద్ర బోస్,ఝాన్సీ లక్ష్మీబాయి,శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడేమానని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్ ఎస్ వైస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా,బ్రిటిష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి స్వాతంత్ర్య సమరయోధులు లేరు ,ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మరోసారి స్వాతంత్ర్యం పై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. హిందుత్వ ప్రమేయం లేకుండా గిరిజన సంఘాలు దేశ వ్యతిరేకులుగా మారతాయని భగవత్ చేసిన వాదనను ఖండించారు. యావత్ భారతదేశం గొప్ప వైవిధ్యాన్ని తుడిచివేయడానికి ఆర్ఎస్ఎస్ ఎజెండాను ప్రేరేపిస్తాయని, చరిత్ర మరియు సామాజిక ఐక్యత యొక్క ఈ వక్రీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులందరూ ఉద్యమించాలని తెలంగాణఎన్ ఎస్ యు ఐ పిలుపునిచ్చారు. ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ ను అరెస్ట్ చెయ్యాలి లేనియెడల దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బిజెపి ఆఫీసులను కేంద్ర మంత్రుల ఇళ్లను ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టానికి తెలంగాణఎన్ ఎస్ యు ఐ సిద్ధంగా ఉందని చేయించారు.



# నేడు శివరాంపల్లి, గగన్ పహాడ్ శంషాబాద్ లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్, జనవరి 17(ప్రభాత ఉదయం) శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు శివరాంపల్లి, నేషనల్ పోలీస్ అకాడమీ, వీకర్ సెక్షన్ కాలనీ, రెడ్డి కాలనీ, ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన సులేమాన్ నగర్, కాజా హొటల్, డైమండ్ సిటీ, చింతల్ మెట్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు వాదేయి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని రాల్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో నిర్వహణ, చెట్ల కొమ్మలను తొలగించడానికి ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సీఎస్కే కాలనీ, రాఘవేంద్ర కాలనీ, బాలాజీ టౌన్షిప్, రాల్లగూడ, ప్రకాష్ నగర్, యాదవ కాలనీ, ఫోర్డ్ గ్రాండ్, ఊటుపల్లి, వెంకటేశ్వర కాలనీ, మధ్యాహ్నం నెక్స షోరూం, శ్రీనివాస కాలనీ, డిటిడిసి సర్వీస్ రోడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పద్మశాలి పురం విద్యుత్ పీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆప్కో కాలనీ, పద్మశాలిపురం, మధువన్ కాలనీ, రవి ఫుడ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రవి ఫుడ్ పారిశ్రామిక ప్రాంతం, రామ్ చరణ్ ఆయిల్ మిల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లీ కూతుళ్లు మృతి


బుద్వేల్, జనవరి17(ప్రభాత ఉదయం): రోడ్డు ప్రమాదంలో తల్లి కూతుళ్లు దుర్మరణం చెందిన సంఘటన ఇది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... ఫలక్ నుమా కందికల్ గేట్ ప్రాంతానికి చెం దిన అజీమ్, రుక్సానా బేగం లు భార్యభర్తలు. అజీమ్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి తన మోటార్ సైకిల్ టీఎస్ 07 జీఈ 1799 పై భార్య రుక్సానా బేగం (29), కుమారుడు ముజమ్మిల్, కూతురు షీఫా బేగం(3)తో కలసి లంగర్ హౌజ్ వెళ్లారు. తిరిగి రాత్రి 11 గంటల సమయంలో ఫలక్ నుమా కందికల్ గేట్ కు వస్తున్నారు. వారి వాహనం మైలార్దేవుపల్లి ఉడం గడ్డ దాటిన తర్వాత శివాలయం వద్దకు రాగానే వెనుకాల నుంచి వేగంగా వచ్చిన టీఎస్ 06 యూబీ 1339 నెంబర్ గల టిప్పర్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో అజీమ్ క్రింద పడిపోయాడు. బైక్ పై కూర్చున ఆయన భార్య రుక్సానా బేగం, కూతురు షిఫా బేగంలు లారీ చక్రాల క్రింద పడి అక్కడిక్కడే మృతి చెందారు. అజీమ్ కు ఆయన కుమారుడు ముజమ్మిల్ కు స్వల్ప గాయాలైనాయి .సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు.

**అగ్రహంతో టిప్పర్ అద్దాలను పగులగొట్టిన స్థానికులు :**


ఇద్దరు మరణానికి కారణమైన టిప్పర్ అద్దాలను ఆగ్రహంతో స్థానికులు పగులగొట్టారు. పోలీసులు వారిని చెదర గొట్టి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ ను స్వాధీనం చేసుకుని టిప్పర్ డ్రైవర్ పహడీషరీఫ్ మామిడిపల్లి కి చెందిన చీరాల శివ(37) ను అదుపులోకి తీసుకున్నారు. కేసును మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సత్యకుమార్ దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణం అయిన లారీ



రుక్సాన బేగం



షిఫా బేగం

# వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల ఖాళీలను భర్తీ చేయాలి



డాక్టర్ జి చిన్నా రెడ్డిని కలసి అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నియామకాలను చేపట్టాలని ముఖ్యమంత్రి కి తెలపాలని విజ్ఞప్తి చేస్తున్న పీహెచ్ డీ స్కాలర్ లు

## పీహెచ్డీ, ఎంఎస్సీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

బుద్వేల్, జనవరి17(ప్రభాత ఉదయం): వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టాలని కోరుతు శుక్రవారం పీహెచ్డీ స్కాలర్స్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాజేం ద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న డాక్టర్ జి.చిన్నారెడ్డిని కలసిన విద్యార్థులు ఖాళీగా ఉన్న ఆసిస్టెంట్ ప్రొఫెసర్ ల నియామకాలను వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల ద్వారా భర్తీ చేయాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం కావాల్సిన అన్ని రకాల అర్హతలు ఉన్న విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ రెండు విశ్వవిద్యాలయాలలో 887 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాల్సి ఉండగా నేడు కేవలం 450 మంది మాత్రమే పని చేస్తున్నారన్నారు. మరో 437 మంది అవసరమని గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వం చొరవ తీసుకునేలా కృషి చేయాలన్నారు.

**స్టై ఫండ్ పెంచాలి:**

వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో పీహెచ్డీ, ఎంఎస్సీ చేస్తున్న విద్యార్థుల స్టైఫండ్ ను పెంచాలని విద్యార్థులు కోరారు. 2011 నుంచి పీహెచీ చేస్తున్న వారికి రూ. 7వేలు, ఎంఎస్సీ చేస్తున్న వారికి రూ. 5వేల చొప్పున 20 నుంచి 25 నెలలకు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఆం ధ్రప్రదేశ్ లో ఉన్న ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాత్రం పీహెచ్డీ చేస్తున్న వారికి రూ. 10వేలు, ఎంఎస్సీ చేస్తున్న వారికి రూ. ఏడు వేల రూపాయలను 24 నుం చి 36 నెలలకు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. అదికూడా 2019 ఆగస్టు 26 నుంచి చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో చదువుతున్న పీహెచ్డీ విద్యార్థులకు నెలకు రూ.25వేల చొప్పున 36 నెలల పాటు, ఎంఎస్సీ చేస్తున్న విద్యార్థులకు నెలకు రూ. 15వేల చొప్పున 24 నెలలకు చెల్లించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. డాక్టర్ జి.చిన్నారెడ్డి ని కలసిన వారిలో పీహెచ్డీ స్కాలర్స్ సత్యమూర్తి నాయక్, జి.వినయ్. భాను. సురేందర్, శంకర్, రాజ్ కుమార్, ప్రవీణ్ లు ఉన్నారు.



## ఆధునిక టెక్నాలజీతో గుండె ఆపరేషన్లు

**మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ భద్రారెడ్డి**

కుత్బుల్లాపూర్, జనవరి 17(ప్రభాత ఉదయం) ఆధునిక టెక్నాలజీతో గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ భద్రారెడ్డి తెలిపారు.హైదరాబాద్ లోని మల్లారెడ్డి నారయణ హాస్పిటల్ లో మినిమల్ ఇన్వేసిసే సర్జరీలో 100 గుండె ఆపరేషన్ లు విజయవంతంగా నిర్వహించి ఆ 100మంది కొలుకున్న పేషంట్స్ తో హాస్పిటల్ యాజమాన్యం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది .పేషంట్ల జీవితాలని దృష్టిలో ఉంచుకుని పేషెంట్ల గుండె ఆరోగ్యంగా ఉండేందుకు బైపాస్ సర్జరీలు చేయకుండా పెరిగిన టెక్నాలజీతో మినిమల్ ఇన్వేసిస్ సర్జరీద్వారా చాతీపై 3 ఇంచుల కోతతో విజయవంతంగా ఆపరేషన్ లు నిర్వహించేందుకు వీలుగా మల్లారెడ్డినారయణ హాస్పిటల్ లో అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చి గుండె ఆపరేషన్ లను సక్సెస్ చేస్తున్నారు.మల్లారెడ్డి హెల్త్ సిటీ డైరెక్టర్ ప్రీతిరెడ్డి మాట్లాడుతూ...నార్త్ హైదరాబాద్ లోనే మొట్టమొదటగా డా..హరీష్ బడామి(కార్డియాలజీ) ఆద్వర్యంలో మినిమల్ ఇన్వేసివ్ సర్జరీలను మల్లారెడ్డి నారయణ హాస్పిటల్ లోనే తక్కువరేటుకే చేస్తూ,2వారాల్లో పేషెంట్లు పూర్తిగా కోలుకునే విధంగా గుండె ఆపరేషన్ లను విజయవంతంగా నిర్వహిస్తున్నామని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు..మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డా..భద్రారెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి నారయణ హాస్పిటల్ లో గడిచిన 10నెలల్లోనే 100మినిమల్ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని,రానున్న 3నెలల్లో రోబోటిక్ సర్జరీలతో అతి తక్కువటైంలో మెరుగైన సర్జరీలను చేసి అతి తక్కువ టైంలో పేషెంట్లు త్వరగా కొలుకునే విధంగా ఆధునాతన ఎక్విప్మెంట్ మిషనరీల ఆదారంగా ఎర్పాట్లు చేస్తున్నామన్నారు..




## 25 వసంతాల తర్వాత ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకుందాం నేస్తమా**

**విద్యను అభ్యసించే రోజులే విలువైనవి మళ్లీ తిరిగి రాని రోజులు**

**ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను పూర్వ విద్యార్థులు ఎన్నటికీ మరవలేం**

**ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం.... ఉపాధ్యాయులు**

కూకట్‌పల్లి,జనవరి 17 (ప్రభాత ఉదయం)సిద్దిపేట్ జిల్లా, నంగునూరు మండలం, నర్మెట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 -1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. నర్మెట హై స్కూల్ లో చదువుకున్న రోజులని, గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులేరోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమతమ మనసులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన చిలిపి అల్లర్లు, ఆడిన ఆటలు, పాడిన పాటలు, ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నామ న్న భావన కలుగుతుందన్నారు. మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నామని అన్నారు. విద్యార్థి, విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లలు గా మాదిరిగా మారి ఆటపాటలతో, పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించి సంతోషంగా గడిపారు. అనంతరం ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాభ్యాసం, నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు.



## యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామశాలలు దోహదపడతాయి

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

కూకట్‌పల్లి,జనవరి 17 (ప్రభాత ఉదయం) ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామశాలలు ఎంతో అవసరమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బస్తీలో యువత విజ్ఞప్తి మేరకు పార్ది వాడ బస్తీ కమ్యూనిటీ హాల్ భవనంలో వ్యాయామసాలను ఏర్పాటు శుక్రవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పనులను ప్రారంభించారు. గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.18 లక్షల జీహెచ్ఎంసి నిధులతో వ్యాయామ పరికరాల పనులను సర్కిల్ ఏఈ రాధాకృష్ణ, కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. 10 నుండి 15 రోజుల్లో పరికరాలు అమర్చి యువతకు జిమ్ ను అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. నేటి యువత శారీర దృఢత్వాన్ని పెంచుకునేందుకునే విధంగా ప్రతి రోజు వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుని సన్మార్గంలో నడవాలని పార్దివాడ బస్తీ యువతని ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జయమ్మ, శోభన్ బాబు, బబ్లూ, రాజేశ్వర్, తదితర యువకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



సంక్షేమ పథకాల పై అధికారులకు సూచనలు చేస్తున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



గ్రామాలలో అధికారులు సంక్షేమ పథకాలపై నిర్వహిస్తున్న సర్వే అని తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం) ప్రభుత్వ ఆశయాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులతో కలెక్టర్ ఆదర్శ్ సురభి వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రై భతురోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట, ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల, అమరచింత మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు. ఆత్మకూరు మూలమల్ల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయేతర భూములు, లే అవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు.అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు.ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిపిఓ సురేష్, తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ చంద్రశేఖర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 1104 ఉద్యోగ సంఘం నాయకులు

సైబర్ సిటీ విద్యుత్ ఎస్ ఈ చంద్రశేఖర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న 1104 యూనియన్ కంపెనీ అడిషనల్ సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి



మెహదీపట్నం, జనవరి 17(ప్రభాత ఉదయం) విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ సూపర్నెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ కు విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ నాయకులు శుక్రవారం మెహిదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ కంపెనీ అడిషనల్ సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి వివిధ సమస్యలపైన ఎస్ ఈ చంద్రశేఖర్ తో చర్చించారు. ఉద్యోగుల పదోన్నతులు, ఓబిడి మెటీరియల్స్, స్పాట్ బిల్లింగ్, ఫీల్డ్ సమస్యల పై వివరించారు. ఎస్ ఈ చంద్రశేఖర్ దృష్టికి 1104 యూనియన్ కంపెనీ అడిషనల్ సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి తీసుకెళ్లిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల1104 యూనియన్ సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ రామ్ మోహన్ , రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ , సైబర్ సిటీ సర్కిల్ ఆఫీసు సెక్రటరీ గౌస్ , రాజేష్ ,ఇబ్రహీం బాగ్ డివిజన్ ప్రెసిడెంట్ రత్నం , సెక్రటరీ మూర్తి, శంకర్ నాయక్ , గచ్చి బౌలి డివిజన్ ప్రెసిడెంట్ లింగుస్వామి , సెక్రటరీ రవికిరణ్ , కొండా పూర్ డివిజన్ ప్రెసిడెంట్ భిక్షపతి , సెక్రటరీ కుమార్ , మధుసూదన్ రెడ్డి , సిహెచ్ రాజు , రాఘవేందర్ రెడ్డి , సంపత్ రెడ్డి , మురళీకృష్ణ , యాదగిరి , మాణిక్యం , మధుసూదన్ రెడ్డి, నర్సింగి, అరుణ , బిందు, కైరున్నిస , నాయకులు కార్మిక సోదరులు పాల్గొన్నారు.



## పేదవాడికి సరియైన వైద్యం అందించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, జనవరి 17(ప్రభాత ఉదయం) పేదవాడికి సరియైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం సహాయనిధి ద్వారా వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వెంకటాపురం , అల్వాల్ డివిజన్ కు చెందిన 11మంది లబ్దిదారులకు 4 లక్షల తొంబై నాలుగు వేల అయిదు వందల రూపాయలు విలువ చేసే సి.ఎం.ఆర్.ఎఫ్.చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. వెంకటాపురం డివిజన్ కు చెందిన వెంకటేష్ కి13,500, మేరీకి 38,500, రమా కి 60 వేలు, అల్వాల్ డివిజన్ కు చెందిన గంగారం కి 52,000, శ్రీనివాస్ రావ్ కి 51,000, దినాకర్ కి 29,000, బాలయ్య కి 45,000, మౌనిక కి 25,500, పద్మా కి 60 వేలు,వాసవి కి 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తన కార్యాలయంలో సి.ఏ.ఆర్.ఎఫ్ కోసం ప్రత్యేక బృందం పనిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సి.ఎం.ఆర్.ఎఫ్, ఎల్ఓ.సి లను ఇప్పించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అధికంగా లబ్ధి పొందిన నియోజకవర్గాలలో మల్కాజిగిరి ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ , స్థానిక నాయకులు అనిల్ కిషోర్ శరణగిరి,రహ్మత్ ఖాన్ సురేష్ రజక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఆరు గ్యారెంటీలను రేవంత్ ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది..**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జగదీశ్వర్ గౌడ్..**



కూకట్‌పల్లి,జనవరి 17 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇం దిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరో సా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో భాగంగా ఈ నెల 16 నుండి 20 వరకు అధికారుల బృందం పర్య టించి అర్హులను గుర్తించే ప్రక్రియ మొదలైందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోడం జరుగుతుందని, ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆశించారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను ప్రభుత్వం అమలు పరిచింది అనిపేదవాడి కళలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఉండే సొంతింటి కళను నెరవేర్చే ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యమిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వారి ఇంటి వద్ద ఫోటో తీసి ఆప్ లో పొందుపరుస్తూ ఎవరి ఇల్లు వారే నిర్మించుకునే విధంగా ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి, దరఖాస్తు చేసుకొని వారికోసం దరఖాస్తు చేస్కోడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు దరఖాస్తు చేసుకున్న వారు చనిపోతే, వారి కుటుంబ సభ్యులు తిరిగి దరఖాస్తు చేసుకోడానికి అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు.జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అందించే ప్రక్రియ ప్రభుత్వం ఇప్పటికె ప్రకటించడం అందరికి విదితమే అని, తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని, కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డుల పంపిణి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుందని, మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608